



రూప కొత్తగా వోతి వే: సువిరావటం రూపని ఏమీ అడగడానికి వీల్లేక క్లాసు
క్లాసంతా గమనించారు అప్పటికే పిల్లలు ఊరుకున్నారు. స్కూలు గంట
మాష్టారు పాఠాలు చె: ండటంవల్ల కొట్టగానే బిలబిల్లాడుతూ పిల్లలంతా బయ

టకు వొచ్చేరు. రూపని చుట్టుముట్టారు. 'ఇంక రోజా వేసుకుంటావా వోణీ!' అంది ఒక పిల్ల. 'రోజా వేసుకోమంది మా అమ్మ' అంది రూప.

'మూడు రోజులు సెలవు పెట్టిందికద ఇంక ఓణీలు వేసుకోకపోతే బాగుండదు' అంది ఒక గడుగ్గాయి! గర్ల్సు స్కూలు ఆడపిల్లలు రోడ్డు ఎక్కేసరికి హైస్కూలు, జూనియర్ కాలేజి మగపిల్లలూ వీళ్ళ వెన కాతల బయలుదేరారు. నలుగురు ఆడ పిల్లల మధ్యనవున్న రూపని గుర్తుపట్టారు

డబ్బున్న వాడి బిడ్డ డ బ్బున్న వాడే అవుతాడు. కాని పరిస్థితుల
ప్రాబల్యంవల్ల కాల ంరి పతనమైన స్త్రీ బిడ్డలైనంత మాత్రాన
ఆ బిడ్డలు అవినీతి వ ంవ్వాలని రూలేమీ లేదు. అయితే అటు
వంటివారు సమాజంల ఎటువంటి స్థానం పొందగలుగుతున్నారు?

ఐ. ఏ. యస్. అచ్యుతవల్లి.




'పరేయ్! బుక్కింగ్ ఓపెన్‌రా!' అన్నాడు. ఇంకొక రాలుగాయి రూపకి కాస్తంత ముందుకు వచ్చి—

'పిల్లా నీ రేటెంత?' అన్నాడు. తక్కిన పిల్లలు గొల్లున నవ్వారు.

"దీనిది ఫస్ట్‌క్లాసనుకుంటా. దీని అక్కడే ఐదు దాటింది! జనతా క్లాసుతో దీని మదర్‌ని చూడొచ్చు!' అన్నాడింకో రౌడీపిల్లాడు. రూపకి కళ్ళమ్మట నీళ్ళు కారాయి! కూడా నడుస్తున్న ఆడపిల్లలు ఎప్పుడో చెదిరిపోయారు. దారేపోతున్న రిక్షా ఆపి అందులోకి ఎక్కింది. 'ఎక్కడి కండమ్మాయిగారూ!' అన్నాడు రిక్షావాడు. తానుంటున్న వీధిపేరు చెప్పింది. రిక్షావాలాకు హుషారు వచ్చింది. 'ఎక్కలేనే బండెక్కలేనే!' అంటూ త్రొక్కుకుపోతున్నాడు. ఇంటిముందాగగానే, రూప వాడికి డబ్బులిచ్చేసి, గబగబా తన గదిలోకిపోయి పుస్తకాలు డ్రాయరుమీద పడేసి, మంచం మీద బోర్లగిలపడి వెక్కి వెక్కి ఏడవసాగింది. రిక్షావాడు విశాలని కేకేశాడు.

'ఏమిటి?' అంది.

'ఈ పిల్ల పెద్దదయినట్లుంది! ఏం పుచ్చుకుంటావ్?' అన్నాడు. విశాల గుండెల్లో గునపం దిగినట్లు బాధపడింది. కాని వాడిమీద కోపం ప్రకటించలేదు. వాడివి ఏదన్నా అంటే ఎంతకన్నా తెగి ...డు. అంచేత తన బాధని గుండెల్లో ...స్త్వగా దిగమ్రింగింది.

'ఈ పిల్ల చదువుకుంటానంటోంది' ...ది విశాల.

'ఏం చదువులెద్దూ! చదువుకున్న ...ళ్ళా సంసారుల్లాగ వుంటున్నారా! ఫాన్సీ ...ట్లు నీలాంబరం మహా మోజు పడుతు ...డు. ముద్దువచ్చినప్పుడే చంకనెక్కాలి ...కి నూటయాభయిదాకా పెడతాడు!' ...న్నాడు.

'ఏమో అది ఒప్పుకోదు' అంది ...ల.

'నువ్వు ఒప్పించాలి. రాత్రికి గాడీ ...కువస్తాను' అంటూ ఈలవేసుకుంటూ ...పోయేడు. విశాల దిగాలుగా నిలబ...ి. నెమ్మదిగా వెనకాతలకి వచ్చి నిల...ది సుధ. తల్లి బుజంమీద మృదు... తట్టింది. విశాల వెనక్కిచూసింది. ...ని చూడగానే ఎక్కడలేని దుఃఖమూ ...చుకువొచ్చింది. సుధని వాటేసుకుని ...రుమంది ఒక్కసారి! సుధకి తల్లి ...ం చూసేసరికి తనకీ ఏడుపువచ్చింది. ...మ్మట నీళ్ళు కారుతూండగానే—


...వూరుకో అమ్మా! వూరుకో! మా ...క్రవికాదా!" విశాల కళ్ళనీళ్ళు తుడుచు...ా పిచ్చిగా నవ్వింది.

'మీ అమ్మనే తల్లీ! అమ్మా అనే మీ ...పిలుపు వినాలనే తహతహతోనే నేనీస్థితికి ...గజారేను. ఇప్పుడు తెలుసుకున్నాను ...ఎంతటి జారుడు మెట్టుమీదకి కాలు ...జాచి దిగానో ఇప్పుడు తెలుసుకున్నాను. ...ని ఏం లాభం? నా చిన్నారి తల్లులు ...మీకుకూడా నానించి అవమానాలు తప్పటం ...లేదు!' అంది.

'సుధ అంది 'అమ్మా! జరిగిందానికి ...బాధపడి ప్రయోజనంలేదు. ముందు రూప...నైనా ఈ వాతావరణంలోంచి తప్పించాలి. వెంటనే పట్నంవెళ్లి హాస్టలు వసతి వున్న స్కూల్‌లో జేర్పించాలి!'

"సుధా! నా చిట్టి తల్లీ! ఇద్దరం కష్ట...తూంటేనే మన పొట్టలు పూర్తిగా ని...టం లేదు. నేను పూర్తిగా రోగిష్టి మ...వయిపోయాను. ఇంక పొరుగూరులో దాన్ని హాస్టళ్ళల్లో వుంచి చదివించాలంటే మా...లా!" అంది విశాల.

"అల్లా కూర్చుంటే 'రూప'కూడా మన...తే పడుతుంది. "అమ్మా! అది చక్కగా చదువుకోవాలి. అదృష్టం ...ంటే ఎవరైనా మంచి యువకుడు దాన్ని పెళ్లి చేసుకోవచ్చును. లేకపోతే హా...గా వుద్యోగం చేసుకుంటుంది. అప్...డు మనం ఇద్దరం దాని దగ్గరే వుం...ం. చక్కగా అది ఏ లెక్చరరో, డాక్టరో అవుతే మనం లెక్చరమ్మ గారి, అక్కా..., అమ్మ అంటూ గౌరవంగా చూడ...బడు...ం! అంచేత ఎల్లాగో అల్లా 'రూప'ని ఈ ...ూరునుంచి ఇంకో వూరు పంపించెయ్యాలి,' అంది సుధ. సుదకేసి చూసింది విశా... సుధ కళ్ళు పట్టుదలతో తీవ్రంగా మెరుస్తున్నాయి, సుధకి నిండా పదైవి ...దేళ్ళు లేవు. అప్పుడే లోకంయొక్క వత...పడి కంఠస్థం చేసింది. 'రూప'కి ...న్నవే పద్నాలుగూ నిండాయి! ఊళ్ళోవే వున్న గర్ల్స్ స్కూల్లో పదో క్లాసు చదువు...ోం! రూప, సుధ పెద్ద రూపమూ...





కొదు, చామన చాయగా వుంటారు, సుధ కొంచెం పొడగరి, కళ్ళు పెద్ద, రూప బొద్దుగా వుంటుంది, పొడుగు జడతో వయసు తెచ్చిన మెరుపుతో ఆకర్షణీయంగా వుంటుంది. సుధ వంకులొంతుల చిన్న జడతో కాస్త సన్నగా వుంటుంది. విశాల బాగా నలుపు: పైగా ముఖాన్ని స్ఫోటకం మచ్చలు. సుధని చూస్తోంటే తన భర్త వెంకటయ్య జ్ఞాపకానికి వచ్చాడు. విశాల కళ్ళు చెమ్మగిల్లాయ్. అంతటి అమాయకుడ్ని తాను దాంపత్యం మీది ప్రబలమైన వాంఛతో వంచించింది. అందుకనే తన కళ్ళముందే తన సంతానం బాధపడాల్సి వచ్చింది.

ఆపలు పాతిక సంవత్సరాలు వచ్చే దాకా విశాల తను ఒకరికి 'భార్య' అవ గలిగే అర్హత కలిగి వుంటుందనుకోలేదు. ఏమండుగురు సంతానంలో ఏడవ కడ గొట్టుపిల్ల కావడంతో పిల్లలందరి శుభ కార్యాలు చేయవలసి రావటంతో విశాల వంతు వచ్చేసరికి బాగా లేద స్థితిలోకి వచ్చేసారు విశాల తల్లిదండ్రులు

రోజూ స్కూలుకి వెళ్లినా, వైవిమి దేళ్ళు వచ్చినా, ఎవిమిదోతరగతి దాటలేక పోయింది విశాల. చదువా పాండిత్యం: రూపసా: కాదు. ధనమా: కావ్య ఇంక విశాలను భార్యగా పొందగలిగేటంత విశాల హృదయులు వుంటేటందుకు ఆ దేశం నోచుకోలేదు. ఒక పూట వుండి ఒక పూటలేక అభిమానమే మూలధనం పెట్టు కొన్నున్న విశాల తల్లిదండ్రులకి విశాల పెళ్ళి ఒక పెద్ద విడదీయలేని చిక్కు సమస్య అయింది. ఆఖరికి అయిదు సంవ త్సరాలూ విందు కాయమగా అవ్వగా వాళ్ల దూరపుచుట్టం వీరయ్యమామ వెంకటయ్య సంబంధం తీసుకువచ్చేడు. వెంకటయ్యకి నలభయ్ సంవత్సరాలుంటాయి. దృఢంగా, నల్లగా, పొడుగ్గా వుంటాడు. మాట ముద్దగా నంగిగా వుంటుంది.

పొలంపనులు చేసుకుంటాడు. అతనికి ఇద్దరన్నలున్నారు. వాళ్లు చదువుకున్నారు వుద్యోగాలు చేసుకుంటున్నారు. భార్యలూ పిల్లలూ వున్నారు. వాళ్ళ పిల్లల్ని ఆడిస్తూ, ఇంట్లోకి కావిడేసుకుని చెరువునీళ్లు జేర బోస్తూ, పాలేర్లతో పొలానికివెళ్లి ఊడ్పు లప్పుడూ, కలుపుతీతలప్పుడూ కోతల ప్పుడూ, కుప్పనూర్పిళ్లప్పుడూ కలసి పనిచేస్తుంటాడు. వీరయ్యమామగారి రోజులనుంచి వెంకటయ్యకి సంబంధాలు వెతుకుతున్నారు. కాలం కలిసిరాలేదు. విశాలని అడగ్గానే మారుమాట్లాడకుండా ఒప్పుకున్నారు విశాల తల్లిదండ్రులు విశాల పెళ్లిపీటలమీద భర్తవైపు చూసింది పెదాలు సాగదీసి వెర్రినవ్వు నవ్వాడు వెంకటయ్య. విశాల కాపరానికి వొస్తూనే భర్తకీ తనకీ ఆ ఇంట్లో వున్న స్థానం ఏమిటో గ్రహించుకోగలిగింది. భర్త పాలేరు: తను వంటలక్క: తోడికోడళ్ల యొక్క ఔన్నత్యం, వాళ్ల షోకూ, వాళ్ళ పిల్లల ముద్దుముచ్చట్లు అన్నీ మౌనంగానే నాలుగు సంవత్సరాలు భరించింది. ముగ్గు రన్నదమ్ములకీ కలిపి పదెకరాల పొలం వుంది. ఇద్దరు పాలేళ్లూ, వెంకటయ్యా కలసి కాయగూరలూ, మామిడి, అరటి, జామ మొదలయిన ఫలాలూ, కొనవలసిన అవసరం లేకుండా పండించి ఇంట్లో పోసేవారు.

వెంకటయ్య పెద్దన్న భీమారావు కొంచెం రసికుడు. రెండు పూటలా చిక్కని గేదె పెరుగుతో భోజనం, పళ్లూ, పాలూ సమృద్ధిగా లభించటంతో కాకి లాంటి విశాల వంటికి కాస్త కండబట్టి మెరుపూ, నునుపూ వచ్చింది. నలుగురు పిల్లల తండ్రి భీమారావు. ఇద్దరాడపిల్లలకి పెళ్లిళ్లు చేసాడు. వాళ్లు పురుళ్ళకీ పుణ్యా లకీ పండగలకీ పబ్బాలకీ వస్తూ పోతూ వుండే వారు. విశాలకి సంవత్సరం పాటు వెంకటయ్యతో కాపురం సాగించేసరికే వెంకటయ్య 'జడుడ'ని తెలిసింది. తిండికీ బట్టకూ లోటు లేదు. చేతినిండా పని చేయటం, చిన్నప్పట్నించీ లేని సంసా రంలో పెరిగిన విశాలకి ఏమంత కష్టం కాదు. కాని తిండీ, బట్టా మాత్రమే మనిషికి ముఖ్యమయ్యే పక్షంలో లోకంలో ఇంత హింసా దౌర్జన్యాలకు కారణాలు వుండనే వుండవు: విశాల కురూపి కావచ్చును. కాని వయసు వుంది: కోర్కె వుంది. కోర్కెలకు అతీతంగా వుండగలిగేటంత మానసిక సంస్కారం, విజ్ఞానం, విశాల పుట్టి పెరిగిన సామాన్య సంసారిక వాతా వరణం ఆమెకు ఈయలేదు. అను నిత్యం పురుళ్ళు, పిల్లలు పుట్టిన రోజులు, నాళ్ల ముద్దు ముచ్చటలు చూస్తూ, తోటికోడళ్ళు మురిసిపోవటం చూసి విశాలకి తాను బల వంతంగా ఈ అమృత బంధనాలవించి



వంచింపబడినట్లు తనమీద తనకే సానుభూతి కలగసాగింది. దానితో కోర్కెలు కూడా అదే పనిగా విజృంభించసాగాయి. వెంకటయ్యతో రెండేళ్ళు కాపురం తర్వాత ఒక రాత్రి భీమారావు లాలింపుకి లొంగిపోయింది. సుధ పుట్టిన తర్వాత విశాల అంత ఉత్సాహం చూపించకపోయినా భీమారావు విశాలను వదలలేదు, రూప కడుపుతో వుండగా విశాల భయపడింది. వెంకటయ్య అమాయకుడు. ఉన్న పది యకరాల పంటా తోటి కోడళ్లూ, పిల్లలు నిరంతరం అనుభవిస్తున్నారు. ఈ వరస వెంకటయ్య శరీర శ్రమ అంతా దాయాదులు అనుభవిస్తోంటే తన పిల్లలకి ఏం మిగులుతుంది! ఒక రాత్రి భీమారావు నిలదీసి అడిగింది.

'మీరు ఎప్పుడు పంచుకుంటారు?'

భీమారావుకి కంపరమెత్తింది. అతని యాభయ్యేళ్లు దాటాయి. ఇంక రెండుమూడు ఏళ్ళలో ఉద్యోగంలోంచి రిటైరైపోతాడు. పది యకరాలు మూడు ముక్కలుచేస్తే మూడేసి యకరాలు వస్తాయి. ఉమ్మడిగా వుంటే తమ్ముడికి నలుగురూ ఆడపిల్లలే, వాళ్లకి పెళ్లిళ్లు చేయించేసి పదెకరాలు తనే అట్టిపెట్టుకోవచ్చును. అతని కొడుకులు పట్నంలోనే పెద్దచదువులు చదువుతున్నారు. వెంకటయ్యకు బుద్ధిబలం కన్నా కండబలం వుంది. వెంకటయ్య వేరు పంపించేస్తే తాను తన భాగానికి వచ్చేదికూడా సాగుచేయించుకోలేడు.

'ఏం పంపకాల మీదికి పోయింది ధోరణి?' అన్నాడు.

'మీ పిల్లలు పెద్దవాళ్లయినారు! శంకరం గారి ఆడపిల్లలూ పెళ్ళిళ్ళకి ఎదిగారు. ఇంకనయినా ముక్కా-చెక్కా ఎవరిది వారు తీసుకోవటం న్యాయంకాదూ?' అంది విశాల.

'నీ ధర్మపన్నాలు దేనికో నాకు బాగా తెలుసు. వెర్రి వెంకటయ్యని అడ్డంపెట్టుకుని, వూళ్ళోవున్న కుర్రముండాకొడుకులతో కులుకుదామనుకుంటున్నావా?' అన్నాడు భీమరావు. విశాలకి ఆ మాటతో రోషం వచ్చింది. తనున్న స్థానం ఏమిటో మర్చిపోయింది.

'ఎందుకలా కోపం తెచ్చుకుంటారు! వెర్రి వెంకటయ్య కనుకనే, గొడ్డులా చాకిరీ చేసి మీకు పండించి పోస్తున్నాడు. వెర్రి వెంకటయ్య గనకనే ఆయన భార్యనయిన నన్ను మీరు లోబరుచుకోగలిగారు. కుర్రకారు మీద నాకు మోజువుంటే మీ వెర్రి వెంకటయ్యని పెళ్లాడేదాన్నేకాదు. నాకూ పిల్లలు పుట్టుకువస్తున్నారు. ఆయనకూ వయసు చెల్లుతోంది! ఎన్నాళ్లిలా ఉమ్మడి తమ్మడి కాపురం చేయగలం! ఎవరిది వాళ్ళు తీసుకుంటే ఖర్చుతక్కువా శ్రమ తక్కువా అవుతుంది. ఆయనకి మటుకు సుఖపడేందుకు హక్కులేదా?' అంది.

'ఆఁ బాగానే సుఖపడుతాడు. ఇంత మంది బలగం వున్న కొంపలోనే నువ్వు అందరి కళ్లూ గప్పి నాతో సరసమాడుతున్నావు. ఇంక వేరువుంటే నీ చలాకీతనానికి వేరే హద్దేమి వుంటుంది? అల్లాంటి కుటిలనీతికి నేను తావీయను. వుంటే ఇల్లాగే పడివుండు. ఈసారి కాన్పుతో ఆపరేషన్ చేయించేసుకో లేకపోతే నీ అంతు చూస్తాను' అన్నాడు భీమారావు. విశాల ఏమీ అనలేకపోయింది. వెంకటయ్యని రెండు మూడుసార్లు అడగమని పోరింది. 'వెర్రి ముఖమా! మనం ఒక్కళ్లం చేసుకోలేమే,'' అన్నాడు. ప్రాణం ఉసూరుమని వూరుకుంది. రూప పుట్టిన నాలుగు నెలలకి విశాల వరండా వైపు వున్న గదిలో మంచంమీద పడుకుని పిల్లకి పాలు ఇస్తోంది. రాత్రి ఎనిమిది దాటింది. వెంకటయ్య కుప్పలు పొలంమీద వున్నాయని కాపలా పడుకుందుకు వెళ్లాడు! పాలేరు తోటయ్య గదిలోకి వచ్చి తలుపు గడియ పెట్టాడు. ఉలిక్కిపడింది, తోటయ్యని చూసి 'ఏరా ఇల్లా వొచ్చేవు?' అంది.

'నీ కోసమే.' అన్నాడు. దిగ్భ్రాంతురాలయింది విశాల. ఇన్ని రోజులుగా అమ్మగారు, అమ్మగారు అనే తోటయ్య ఒక్కసారిగా ఏకవచన ప్రయోగంలోనికి దిగాడు. 'తాగి వొచ్చావేంరా మాయదారి చచ్చినాడా!' అంటూ పిల్లని మంచంమీద పడేసి లేచి నించుంది.

తోటయ్య విశాలని వాటేసుకోవటం తలుపుమీద దబ దబా బాదుతూ వున్న చప్పుడవటం ఒకేసారి జరిగాయి. విశాల కళ్ళు తిరిగినంత పనయింది. తోటయ్య విశాలని పొదివి పట్టుకునే తలుపు తీసాడు. ఎదురుగా భీమారావు, శంకరం, వెంకటయ్య ఇంకో వూరి పెద్ద మనుష్యులు అయిదారుగురు, ఆ వెనక తనతోటి కోడళ్లు ఇరుగు పొరుగు అమ్మలక్కలు

అంతా ఏదో వింత మృగాన్ని చూసినట్లు చూస్తూ నిలుచున్నారు.

'ఛీ!' అంటూ ఉమ్మేసా భీమారావు.

'ఇదన్నమాట ఈవిడ వ్యవహారం!' అన్నాడు భీమారావు తమ్ముడి శంకరం.

'ఇక్కడెన్నెందుకుండాపురా!' అన్నాడు వెంకటయ్య. అందరూ గొల్లుమని నవ్వారు.

అందరూ తలొక మాట అన్నారు. విశాల ఏమీ అనలేకపోయి . భీమారావుని చూడగానే అతమ ి న ఎత్తు ఇదని ఆమెకి తెలిసిపోయింది అందుకనే అందరికీ చేతులెత్తి దండ పెట్టింది. 'మీరంతా పెద్ద మనుష్యులు. ా దిక్కు దివాణం లేనిదాన్ని. నా గది ికి ఈ తోటగారు ఎందుకు వచ్చా ే ఎలా వచ్చారో నాకు తెలీదు!' అం

'ఇల్లాంటి కబుర్లకేం క , వూరి సంతనందర్నీ పోషించటానికి మాకు దివాణాలేం కొల్లబోవట్ లేదు. ముందు బయటికి నడు!' అన్నాడు శంకరం.

'ఊరి సంత ఎవరూ లేరు బాబూ! ఇక్కడ అందరూ మీ సంతానమే!' అంది విశాల.

కిసుక్కుమని నవ్వాడు తోటయ్య.

'నా కూతుర్ని ఆళ్ల కూతురంటానికి నీకునోరెట్లా వచ్చిందే!' అన్నాడు.

విశాల కాళికా అవతారమెత్తింది.

'పుకగులు పడతావు తోటిగా! మీరు ముష్టి డబ్బుకోసం నామీద అభాండం అయితే వేసారు! కాని దేముడి సాక్షిగా నా మాంగళ్యం ప్రమాణంగా చెప్తున్నాను. నా పిల్లలు జాతి తక్కువ పిల్లలు కారు! భీమారావు బాబుగారు దయతో ప్రసాదించిన భిక్ష ఆ పిల్లలు!' అన్నది. అందరి తలలూ భీమారావు వేపు తిరిగాయి.

'ఛత్ దానివేనే! నాకే పెట్టావ్ ఎసరు రేపో మాపో రిటైరయ్యే ముందా కొంకుని. నాకు నువ్వు కావాలా? తమ్ముడి భార్య నాకు కూతురితో సమానం!' అన్నాడు భీమారావు నవ్వుతూ. ఇద్దరు కూతుళ్లకి పెళ్లిళ్ళు చేసాడు, ఇద్దరు కోడళ్ళు రాబోతున్నారు, ఆయనకా, ఇల్లాంటి లంపటం! ఎవ్వరికీ నమ్మకం కలగ లేదు.

శంకరం భార్య ఆదిలక్ష్మిఅంది.

'చాల్చాల్లే ఇల్లాంటి మాటలు బావగార్ని అనటానికి నీకు నోరెట్లా వచ్చింది? నేను పధ్నాలుగేళ్ల పిల్లప్పుడు కాపరానికి వచ్చాను. ఒక్కనాడు కూడా చిన్న వేళాకోళమయినా చేయలేదు. స్వంత కూతురిలా చూసేరు.'

'నయం! నేను అన్నావ్ కాదు!' అన్నాడు శంకరం.

అందరు పెద్దలూ, విశాల పిల్లలిద్దరూ


**An occasion of bri htness and brilliance. The lig ing up of millions of lamps heralds the onset of a new yea brightening the path of tomorro . A message comes out and re hes you to keep your face alv ys towards the light so that e shadows fall behind you.**

**The message of S dicate Bank is in no way differ t from that of Diwali. The B k thinks of you today and ca s for your tomorrow. Like wali lamp, Syndicate Bank wi lighten your path with a glow which only your happiness wi know.**




# SYNDICATE BANK

## A LAMP THAT BECKONS YOU

**Head Office :**
**ANIPAL (Mysore State)**

K. K. PAI,
Managing Director.

కోటయ్య పిల్లలే అని నిర్ధారించారు.

'పీతో తీసుకు పోరా వెధవా!' అని తీర్పు ఇచ్చారు పెద్ద మనుష్యులు.

"అయ్యబాబోయ్ నా నెల్లాసా గొస్తానీళ్ళని బాబాయ్యా! ఏదో మీ అండనుంటే సుఖ గా రోజులు ఎళ్ళ మారిపోతయ్యనుకున్నాను. దానికి నేను పుస్తికట్టానా పెట్టానా! ఇంట్లో పెళ్లాం నలుగురు బుడ్డోళ్లు వున్నారు ఆళ్ళకే నా కట్టం సాలదు! పెద్దింటి మడుసులు. రారా ఒరే అన్నది. వొచ్చేను. ఆ బారం నా మీద ఎయ్యకండి!' అని గోలెట్టాడు కోటయ్య!

'మీ నాటకం అంతా నాకు నా పిల్లలకీ గుప్పెడన్నం పెట్టాల్సి వస్తుందనేకదా! మీరెవరూ భయపడనక్కర్లేదు!నా బ్రతుకు నేను బ్రతుకగలను. రండి. పోదాం!' అంటూ వెంకటయ్య వైపు తిరిగి.

'వాడెక్కడికి? అన్నారు అన్నదమ్ము లిద్దరూ.

'నాతోటే వుంటారు! నాకు మగ దిక్కుగా వుంటారు.

'ఏం నంగనాచివే! అమాయకుడ్నిచేసి ఇంత అగం చేస్తావు! నీకూడావస్తే ఏదో విషం పెట్టి చంపేస్తావు! మాతమ్ముడు మాకు ఎక్కువకాదు! ఇన్నాళ్లు మేము జాగ్రత్తగా చూడలేదూ! అన్నాడు భీమారావు.

'మధ్యన మీరెందుకు అంత ఇది అవుతారు! ఏమండీ నాతో రారా!' అంది విశాల!

వెంకటయ్య ఆ వూళ్ళోపుట్టి పెరిగాడు. ఒరే వెంకటిగా. వెంకటాయ వెంకన్న అనే పిలుపేగానీ ఏమండీ! అన్న గౌరవ వాచకం, అతను ఎవర్నించీ పొందలేదు. 'విశాల' తను పొలంలో కష్టపడి ఇంటికి వచ్చేసరికి 'అన్నం' అదీ ఆప్యాయతగా వడ్డించడం వేణ్ణీళ్లుపెట్టి స్నానం చేయడం ఇవన్నీ ఆమె దగ్గరుండి చేయటంతో వెంకటయ్య కొంచెం సఖ్యానుభూతి పొందేవాడు. అందుకనే వెంకటయ్య విశాల పిలవగానే.

'వుండయితే నా తుండు గుడ్డ, ఒక జత పంచెలూ ఎత్తుకొస్తా!' అన్నాడు అమాయకంగా.

'ఓర్నీ!' దానెంబడి పడిపోతావా! అది మంచి మనిషి కాదు. నిన్ను గుమ్మంలో కాపలా కాయిస్తాది! నిన్ను కుక్కలా చూస్తాది!' అన్నాడు వూరి పెద్ద మనిషి ఒకడు.

'ఏమండీ! నేను ఎల్లా చూస్తానో మీకు తెలీటంలేదా!' అంది విశాల దీనంగా.

'ఆడమనిషి ఒంటిదాయె ఎట్లాగుంటది! నేను పోతాను!' అన్నాడు వెంకటయ్య!

'ఒరే! వెంకా! నీకేమన్నా పిచ్చి పట్టిందా! నీతో కాపురం చేయదు దాని ఇంటికి కాపలా కాస్తావా! మేము నీకేమన్నా లోటు చేసామా! పిల్లలంతా


*With the Best Compliments from*

Phones : Offi. 24752, 244 
Res. 442399, 32 4

Grams : MAHAJOTHI
Telex : MS. 319

**YADALAM & COMPANY**

1. Thathamuthiappan Street,
Post Box No. 1582. MADRAS-600001

చిన్నయ్య చిన్నయ్య అంటూ నీ వెంట వస్తారే! వదినమ్మలు అగ్గగ్గలాడుదు నీకు వేడి వెచ్చా చూస్తారే! అదేం ందు పెట్టేం్రదా!' అన్నాడు భీమారావు.

'తప్పురా వెంకటాయా! ఇంక ్ళతో లేచిపోయేదాన్ని మనం ముట్టుకోకూడదు. మీ వంశం ఎట్టాంటిది! నిప్పులాంటి మీ పెద్దలు అన్నం ముట్టరు. మీ ంటు!' అన్నాడు ఇంకో వూరి పెద్ద!

వెంకటయ్య ఇబ్బందిగా మ ం పెట్టాడు. 'పోనీలే! పిల్లల్ని ఈ చ్చు కుందాం!' అన్నాడు వెంకటయ్య. విశే విశాల ముఖం విరిసిన చామంతి పూవ య్యింది.


'నాయన్లారా. దానికయినా ఒప్పు ండి. పిల్లల్ని మీ ఇంట్లో వదిలేస్తాను. ంటి దాన్ని! నేను ఏ మూలో దూకినా నాదీ అనే ఒక ప్రాణి ఈ భూలోకంలో మన లితే నా కదే చాల్ను!'

'పిచ్చి వెధవా!' అన్నాడు శ రం.

"పిల్లలు నీకు పుట్టితే వదులుతా ంరా! ఆ పిల్లలు కావాలంటే కోటిగా తీసు కుంటాడు. మనకెందుకీ పాచిప ా!' అన్నాడు భీమారావు.

'పాపం! చిన్నాళ్లు అన్నయ్యా! వేళకి పాలూగట్రా అమరద్దా!' అన్నాడు లిగా వెంకటయ్య.

'వెర్రి కుదిరింది తలకి రోక ట్టు మన్నాడుట! అల్లా వుంది నీ పని ఒసే! ఇంక ఇల్లా ఎదురుగా ండి, బేరాలు ఆడకు! నీవి ఏవయితే వు యో అవి అ ్ని సర్దుకుని దయచెయ్!' అంది భీమారావు భార్య. వెంకటయ్యని ల్లలు ఇద్దరూ చెరొక రెక్క పట్టుకుని లోప టికి తీసుకువెళ్ళిపోయారు. విశాల ల్లల బట్టలూ తనకున్న కొద్దిపాటి లూ తీసుకుని ఈ వూరు వచ్చేసింది. అప్ప ట్నుంచీ ఆ ఇంటా యీ యింటా పాచి పనులు చేసుకొంటూ వుండేది. కా ళ్ళు




గడిచేసరికి సుధ పెద్దదయింది. తల్లితో పన్లోకి వెళ్ళుతూనే స్కూల్‌కి వెళ్ళేది. ఒకసారి విశాలకి బాగా జబ్బు చేసింది. సుధ అప్పటికి థర్డు ఫారం చదివేది! డాక్టర్ ఏదో ఇంజక్షన్స్ వ్రాసి ఇచ్చి అవి కొని తెస్తే చేస్తానని చెప్పాడు. తల్లి పాత పెట్టెలో అడుగునున్న చిల్లరంతా పోగు చేసింది. మూడుంపావలా వున్నాయి. ఆ డబ్బులు! మెడికల్ షాపుకి వెళ్ళింది. షాపు ఓనరు వెంకట్రావున్నాడు! మందుల చీటి చూసేడు. ఇంజక్షన్ ఖరీదు పాతిక రూపాయలు. సుధ తెచ్చినవి మూడుం పావలా! 'మా ఇంటికి వస్తావా! ఇంజక్షన్స్ యిస్తాను' అన్నాడు వెంకట్రావు తెలిపిగా.

సుధకి ఆమాత్రం తెలియకకాదు. తల్లి ఒకటికి రెండుసార్లు పాపివని వేసే యింటి యజమానితో వుండటం సుధ కంట పడింది. తల్లి ఒకోవారి తనూ, చెల్లెలు రూపా నిద్రపోయేక పైమలు రిక్షా ఎక్కి ఎక్కడికో వెళ్ళడం, అయిదూ పదీ తెచ్చి పెట్టిలో అడుగున దాచడం సుధ గమనించేది. అందుకనే వెంకట్రావు రమ్మన గానే అతనివెంట వెళ్ళింది. వెంకట్రావు నెలకో యాభై అలవెన్స్ ఇచ్చేవాడు! తల్లి జబ్బు నిమ్మళించాకకూడా సుధ వెంకట్రావు ఇంటికి రావడం మానలేను. వెంకట్రావు ఇచ్చిన డబ్బుతో చెల్లికి మంచి మంచి లంగాలు కుట్టించేది. చాలా సార్లు విశాల నోటిన తమ దుఃఖ గాథ అంతా విన్న సుధ!

'ఎక్కడిదే ఈ డబ్బంతా?' అంది విశాల ఒకరోజు!

'వెంకట్రావుగారు ఇస్తున్నారు' అంది సుధ.

'ఎందుకు పుచ్చుకుంటున్నావ్! నువ్వు స్కూల్‌కి వెళ్ళడంలేదా?' అంది విశాల కోపంగా.

'నాకు చదువురాదమ్మా! క్లాసులోంచి ఇవతలకి రాగానే అడ్డమైన వాళ్లూ ఇష్టం వొచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఆ మాట లన్నీ నడిరోడ్డుమీద పడి అవమానంతో కృంగిపోవటంకన్నా ఈదారే మంచిదిగా తోస్తోంది! ఫాన్సీకొట్టు రామారావుగారు ఈనెలనుంచీ వందరూపాయలు యిస్తా నన్నారు. అమ్మా! ఎన్నాళ్ళలో చేతులు అరిగేలా అంట్లూ చెంబులూతోమితే మనకి వందరూపాయలు వస్తాయి?' అంది సుధ.

'నా తల్లీ! ఇందుకనే నిన్ను కన్నానా? నిన్ను ఇన్నాళ్లూ పెంచింది ఇలాంటి జీవి తానికేనా?' అంటూ ఆక్రోశించేది విశాల మనస్సు! ఆ రాత్రి విశాల సుధా కూడా ఒకళ్ళని ఒకళ్ళు గాఢంగా కౌగలించుకుని నిద్రపోయారు. వాళ్ల పతనమైన మను ష్యులు అయితే అయివుండవచ్చును కాని వాళ్ళు తల్లీకూతుళ్ళు! ఇద్దరిలోనూ తేనె లూరే మమతామాధుర్యం వుంది. మంచి విందైన మనసు వుంది. చెల్లెలుకోసం తన శీలాన్ని వెచ్చించుకుంది సుధ!



ఎమెస్కో
పుస్తకోత్సవం
197
సెప్టెంబరు 27నుంచి
అక్టోబరు. ...1 వరకు
దసరా-దీపావళి
పండుగ...కు

అదృష్టపు పోటీలో బహుమతులందుకోండి!
తెలుగుప్రచురణరంగంలో ఎమెస్కో సంస్థ రికార్డు!
220 పాకెట్‌బుక్స్-20సం... దాయ సాహిత్య సంపుటాలు
పిల్లల పుస్తకాలు

ఉత్సవకాల పరిమితిలో
పుస్తకాభిమానులకు
విక్రేతలకు
ప్రత్యేక పురస్కారం

అదృష్టపు పోటీలో
లక్కీనంబర్ పడ్డిన
పాఠకులకు

ఎ...బి.డి. కేటలాగునుంచి
...ఎంచుకున్న పుస్తకాల రూపంలో
మొదటి బహుమతి రూ 500
రెండవ బహుమతి రూ 300
మూడవ బహుమతి రూ 200
రూ 50 ...రూ॥ మరో 20 బహుమతులు

అత్యధిక సంఖ్యలో పుస్తకాలు కొన్న
విక్రేతలకు
...షోరూం పరికరాల రూపంలో
...రూ 500-పారితోషికం

పూర్తివివరాలు, గిఫ్ట్‌కూపన్లుగల ... పుస్తకాలు కోరేవారు తమకు
దగ్గరలో వుండే బుక్‌సెల్లర్స్... గాని న్యూస్ ఏజంటునిగాని
కలుసుకోండి - లేదా మాకు... వ్రాయండి — నాలుగు పుస్తకాల
అంతకు పైగా విడిగా ఆర్డర్... పాఠకులకు పోస్టేజి ఉచితం

ఆంధ్రప్రదేశ్
బుక్‌డిస్ట్రిబ్యూటర్స్
రాష్ట్రపతిరోడ్. సికింద్రాబాద్ 3


మాతృత్వంలోని మహత్తర సౌఖ్యాను భూతికి తన శీలాన్ని వెచ్చించుకుంది విశాల. ఆ తల్లీకూతుళ్ళు ఆదమరచి నిద్ర పోతోంటే వాళ్లు పడుకున్న మంచం దగ్గ రకి వచ్చి రూప—

'అమ్మా! అక్కా! మీలాంటి వాళ్ళతో జీవితం గడపటం నా అదృష్టంగా భావిస్తు న్నాను. నేనలా కృంగిపోయి ఏడవగానే మీరూ బేజారెత్తిపోయారు కాబోలు! ఇంక నేను ఎన్నడూ ఏడవను. మీరు నా గురించి ఇంకా పరితపించవద్దు! నేను ఇక్కడే వుండి చదువుకుంటాను. మీరు కన్పించని చోట నేను వుండలేను. మీకు లేని గౌరవం, అభిమానం నాకూ వద్దు, ఈ లోకంలో మనలాంటి వాళ్ళు ఎంతో మంది వున్నారు అనాలోచితంగా ఒక అడుగు ముందుకు వేస్తారు. అగాధం లోనికి జారిపోతారు!' అనుకుంటూ తల్లీ అక్కా కాళ్ళమీద చేతులాన్చి మంచంకి ఆనుకుని కూర్చుండిపోయింది రూప.

తెల్లవారి రూప నిర్ణయం విన్న విశాల, సుధ ఆనందించేరు.

'మనో నిబ్బరం వుంటే ఈ వెర్రి లోకాన్ని లెక్క చేయపనిలేదు. రూపా! ఎవరి జీవన విధానము వాళ్ళది! ఒకళ్ళని హేళన చేసే హక్కు ఎవరికీ లేదు. ఆర్థిక న్యాయం నీతిసూత్రాల్ని పాటిం చడు!' అంది సుధ.

విశాలకి అప్పుడప్పుడు కలలు వస్తూం టాయి. అందులో సుధ, రూప పెళ్లి పీటలమీద చక్కటి వరులతో కూర్చుని వుంటారు. తనూ తన భర్తా వాళ్ళ వెనకా తల వించుని వుంటారు. అల్లుళ్ళనీ, కూతు ళ్ళనీ గర్వంగా చూసుకుంటారు. తన ప్రక్కన భర్తగా ఒకసారి వెంకటయ్య ఇంకొకసారి భీమారావూ నించున్నట్లు కలలొస్తాయి! ఆ రోజంతా మనస్సు చిరాగ్గా వుంటుంది విశాలకి. అంత అంద మయిన కలలు తన కెందుకు రావాలి! అని విశాల పిచ్చిగా ఆలోచించి బుర్ర బాదుకుంటూ వుంటుంది పిల్లలు చూడ కుండా!

• • •